GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను
కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం/ జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.
అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
Spot Speed NEWS
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

సంపుటి : 7 | సంచిక : 197 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | బుధవారం 08-01-2025 | పేజీలు : 3

# ఢిల్లీలో పైచేయి ఎవరిదో..?



## హ్యాట్రిక్ కోసం ఆప్

## ఈసారైనా గెలవాలని బీజేపీ కాంగ్రెస్ ఒంటరి పోరు

**టి మీడియా, జనవరి 7, ఢిల్లీ:**

టి మీడియా, జనవరి 7 అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. గతంలో దశాబ్దాల తరబడి దిల్లీని ఏలిన కాంగ్రెస్‌కు, వరుసగా దిల్లీ ఎన్నికల్లో గెలుస్తూ వస్తున్న ఆప్‌కు, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మధ్య రసవత్తర పోరు జరగనుంది. దేశ రాజధాని ప్రాంతంలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో బలమైన అభ్యర్థులతో సత్తా చాటేందుకు ఈ మూడు పార్టీలు ఎన్నికల వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. ఈ ఎన్నికల్లో దిల్లీ పరిధిలోని స్థానిక సమస్యలే రాజకీయ పార్టీలకు ప్రధాన అజెండాగా మారనున్నాయి. ఉచిత విద్యుత్, నీరు ఇతరత్రా ఉచిత హామీలతో ప్రజలను ప్రధానంగా ఆకట్టుకునేందుకు మూడు పార్టీలు ప్రణాళికలు రచిస్తున్నాయి.

### హ్యాట్రిక్‌పైనే ఆప్ ఫోకస్

మరోసారి దిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే బలమైన సంకల్పంతో ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్నికల బరిలోకి దిగింది. మొత్తం 70 స్థానాల్లో ఆప్ ఒంటరిగా పోటీ చేస్తోంది. ఆప్ నుంచి సీఎం అభ్యర్థిగా అరవింద్ కేజ్రీవాలే ఉంటారు. సీఎంగా ఆతిశీకి దిల్లీ పగ్గాలు అప్పగించే కార్యక్రమంలో ఈ విషయాన్ని కేజ్రీవాల్ బాహాటంగానే చెప్పారు. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి పనులే ఆప్‌ను గెలిపిస్తాయని ఆయన పదేపదే అంటున్నారు. ఓ వైపు బీజేపీని, మరోవైపు కాంగ్రెస్‌ను కేజ్రీవాల్ విమర్శిస్తూ ముందుకు సాగుతున్నారు.

### పార్టీల బలాలు

ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం దిల్లీ స్థానిక సమస్యలపై బాగా దృష్టి పెట్టింది. ప్రధానంగా విద్య, ఆరోగ్య విభాగాల్లో బాగా పనిచేసింది! వీటికి తోడుగా ఇటీవలే అరవింద్ కేజ్రీవాల్ కొన్ని ఉచిత హామీలను ప్రకటించారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి, మహిళలకు ప్రతినెలా ఆర్థిక సాయం, దళిత విద్యార్థుల విదేశీ విద్యకు ఆర్థిక చేయూత వంటి పథకాలను ఆకర్షణీయంగా ఉన్నాయి. అవసరమైతే సీఎం పదవినైనా వదులుకునేందుకు సిద్ధం అనే సందేశాన్ని కేజ్రీవాల్ ఇవ్వడం కూడా ప్లస్ పాయింటుగా మారొచ్చు. దిల్లీ ప్రజల లోకల్ ఛాయిస్‌గా ఆప్ ఉంటుందని కేజ్రీవాల్ అంటున్నారు. ఈ కోణంలోనే ఆయన ప్రచారం చేస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ లాంటి జాతీయ పార్టీలకు దిల్లీ ప్రజల సమస్యలు అర్థం కావడం లేదని ఆప్ నేతలు విమర్శిస్తున్నారు. ఈ విధమైన ప్రచార వ్యూహం ఆప్ కలిసొచ్చే ఛాన్స్ ఉంది. కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా లాంటి అగ్రనేతలు జైలుకు వెళ్లినా ఆప్ క్యాడర్ సుస్థిరంగా నిలవడం మరో కీలకాంశం.

### ఆప్ బలహీనతలు

అవినీతి కేసుల్లో చాలామంది నేతలు ఇరుక్కోవడం ఆప్‌కు వ్యతిరేకతగా మారే అవకాశం ఉండొచ్చు. కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా లాంటి అగ్రనేతలు జైలుకు వెళ్లి రావడం అనేది నెగెటివ్ కావచ్చు. పలువురు ఆప్ అగ్రనేతలు బీజేపీలోకి చేరారు. దీంతో ఆయా స్థానాల్లో బీజేపీకి విజయావకాశాలు పెరగనున్నాయి. దిల్లీ సీఎం అధికారిక నివాసం నిర్మాణంలో అవినీతి, లిక్కర్ స్కాం అభియోగాలు ఆప్ ప్రతిష్ఠను మసకబార్చాయనే అభిప్రాయం ఉంది. పాత నేతలకే అసెంబ్లీ టికెట్ల కేటాయింపు అనేది ఆప్‌కు తలనొప్పిగా మారొచ్చు. పాత నేతల్లో చాలామంది ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అలాంటి స్థానాల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు రాణించే అవకాశాలు ఉంటాయి. కొంతమంది కీలక నేతలకు కేజ్రీవాల్ అసెంబ్లీ స్థానాలను మార్చారు. దీనివల్ల ఆయా అసెంబ్లీ స్థానాల్లో పార్టీ క్యాడర్ కొంత అయోమయానికి గురైంది.

### బీజేపీకి లోక్‌సభ ట్రెండ్ రిపీట్ అవుతుందా

గత లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేరుతో ఎన్నికల బరిలోకి బీజేపీ దిగింది. మొత్తం 7 లోక్‌సభ స్థానాలను కూడా కైవసం చేసుకుంది. కమలదళం దిల్లీలో మునుపటి కంటే చాలా స్ట్రాంగ్ అయింది అని చెప్పడానికి ఇది పెద్ద సంకేతం. దిల్లీలో జరిగిన గత అసెంబ్లీ ఎన్నికల్లో ఈ స్థాయిలో ఫలితాలను బీజేపీ సాధించలేకపోయింది. మారిన ఈ ట్రెండ్ ఈసారి కాషాయ పార్టీకి కలిసొచ్చే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దిల్లీలో చేపట్టిన పలు అభివృద్ధి ప్రాజెక్టుల గురించి ప్రచారంలో బీజేపీ అభ్యర్థులు ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. ఆప్ నేతలు చేసిన 'స్కామ్స్' గురించి వివరిస్తూ ప్రజలను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు.

### బీజేపీ బలాలు

బీజేపీకి దిల్లీలో ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగింది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైంది. ఆప్, కాంగ్రెస్ నుంచి పలువురు కీలక నేతలు బీజేపీలో చేరారు. వారి వెంట బీజేపీలోకి వచ్చిన క్యాడర్‌తో ఓటు బ్యాంకు చాలా వరకు పెరిగింది. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాషాయ పార్టీకి ప్లస్ పాయింట్ కానున్నాయి. దిల్లీలో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తే కేంద్ర ప్రభుత్వ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు స్థానికంగా అమల్లోకి వస్తాయనే అంశం ప్రజలను ఆకట్టుకునే అవకాశం ఉంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వలస వచ్చి దిల్లీలో నివసిస్తున్న వారి అంశాన్ని బీజేపీ ప్రధాన అస్త్రంగా మార్చుకునే ఛాన్స్ ఉంది. దిల్లీ లిక్కర్ స్కాం, సీఎం అధికారిక నివాసం నిర్మాణంలో అవకతవకల అంశాన్ని తనకు అనుకూలంగా, ఆప్‌కు వ్యతిరేకంగా బీజేపీ చేసే అవకాశం ఉంది.

### బీజేపీ బలహీనతలు

సీఎం అభ్యర్థి లేకుండానే బీజేపీ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తోంది. కేజ్రీవాల్ స్థాయిలో జనాకర్షణ చేయగలిగే నేతలు కాషాయ పార్టీలో లేరు. ఇతర పార్టీల నుంచి కొత్తగా బీజేపీలోకి వచ్చిన వారికి, చాలా కాలంగా బీజేపీలో ఉంటున్న క్యాడర్‌కు మధ్య ఇప్పటికిప్పుడు సమన్వయం కుదర్చడం అనేది సాధ్యపడే అంశం కాదు. ఇది ప్రతికూలించవచ్చు. ఒకవేళ దిల్లీలో కాంగ్రెస్ అంతగా రాణించకపోతే, అది ఆప్‌కు ప్లస్ పాయింటుగా మారొచ్చు. కాంగ్రెస్, ఆప్ ఒంటరిగా పోటీ చేస్తుండటం వల్ల బీజేపీ విజయావకాశాలు తగ్గాయనే మాట వినిపిస్తోంది.

### ఒంటరి పోరాటం కాంగ్రెస్‌కు కలిసివచ్చేనా

ఈసారి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి ఆప్ షాక్ ఇచ్చింది. కాంగ్రెస్‌తో చేతులు కలిపే ప్రసక్తే లేదని ఆప్ వెల్లడించింది. దీంతో ఒంటరి పోటీ విషయంలో కాంగ్రెస్ ఆలస్యంగా ఒక నిర్ణయానికి వచ్చింది. ఫలితంగా అభ్యర్థుల ప్రకటన విషయంలో, ఎన్నికల వ్యూహాన్ని సిద్ధం చేసుకునే అంశంలో కాంగ్రెస్ వెనుకబడిపోయింది. కాంగ్రెస్ పార్టీకి దిల్లీలో క్షేత్ర స్థాయిలో బలమైన క్యాడర్ ఉంది. అయితే అందులో చాలావరకు ఇప్పటికే ఆప్, బీజేపీకి వలస పోయింది. మిగిలిన క్యాడర్‌ను ఎంత సమర్థంగా వాడుకుంటుంది అనే దానిపై కాంగ్రెస్ విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి.

### కాంగ్రెస్ బలాలు

సీనియర్ నేతలే కాంగ్రెస్ పార్టీకి ప్రధాన బలం. బలమైన ఫాలోయింగ్ కలిగిన చాలామంది నేతలు పలు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని ఇంకా సజీవంగా ఉంచారు. మైనారిటీలు, పేద వర్గాలు కాంగ్రెస్‌కు ఓటుబ్యాంకుగా ఉండటం ముఖ్యంగా కలిసి వచ్చే అంశం. ఆప్ అగ్రనేతలు ఎదుర్కొంటున్న అవినీతి ఆరోపణలు కాంగ్రెస్‌కు గెలుపునకు అవకాశంగా మారొచ్చు. ఇక ఒంటరిగా పోటీ చేయడం కూడా కలిసొచ్చే అంశం. ఒకవేళ ఆప్‌తో కలిసి పోటీ చేసి ఉంటే తక్కువ స్థానాలే కాంగ్రెస్‌కు దక్కేవి. ఇప్పుడు ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేస్తుండటం వల్ల కొన్నైనా గెల్చుకునే అవకాశాలు ఉంటాయి. ఆప్ నేతలపై ఉన్న ప్రజా వ్యతిరేకత ఓట్లుగా మారి కాంగ్రెస్ అభ్యర్థులకు కలిసి రావొచ్చు.

### బలహీనతలు

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వరకు ఎటువంటి ప్రయత్నాలు చేయకుండా సైలెంట్?గా ఉంది. రాజకీయంగా ఆప్ ప్రభుత్వంపై ఎలాంటి విమర్శలూ చేయలేదు. కేవలం బీజేపీ మాత్రమే ఆ పని చేసింది. దీంతో ప్రజలు ఆప్‌కు పోటీ ఇచ్చే సత్తా బీజేపీకే ఉందని భావిస్తున్నారు. పలువురు అగ్రనేతల వలసలు కాంగ్రెస్‌కు మైనస్ పాయింట్ అవుతాయి.

---

## నేడు విశాఖకు ప్రధాని

- పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ప్రత్యేక ఆకర్షణగారోడ్ షో




**టీ మీడియా, జనవరి 7,విశాఖ :**

బుధవారం విశాఖలో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఈ క్రమంలో పర్యటన ఏర్పాట్లపై సీఎస్? కె.విజయానంద్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధాని పర్యటనలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిందిగా సీఎస్ సూచించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక మొదటి సారి ప్రధాని విశాఖ వస్తున్నారు. బుధవారం సాయంత్రం విశాఖకు చేరుకోనున్న మోదీకి ఎయిర్‌పోర్టులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్వాగతం పలకనున్నారు. ఈ నేపథ్యంలో మోదీతో కలిసి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రోడ్? షోలో పాల్గొననున్నారు.ప్రత్యేక ఆకర్షణగా రోడ్? షో: విశాఖలో రోడ్డు మార్గంలో సిరిపురం కూడలి నుంచి ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ వరకు రోడ్? షో జరగనుంది. ఈ ముగ్గురు కలిసి నిర్వహించే రోడ్ షో ప్రధాని పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. రోడ్? షో అనంతరం ప్రధాని మోదీ బహిరంగ సభ జరగనుంది. ఈ క్రమంలో వివిధ ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

### పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన

అదేవిధంగా ప్రధాని పలు ప్రాజెక్టులకు, రైల్వే జోన్? ఏర్పాటుకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ఎన్?టీపీసీ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ హబ్?, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ హబ్, నక్కపల్లిలో 2001.8 ఎకరాల విస్తీర్ణంలో రూ.1876.66 కోట్లతో ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్కును మోదీ వర్చువల్?గా శంఖుస్థాపన చేయనున్నారు. మోదీ పర్యటన దృష్ట్యా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు.

### పర్యటన సమయాలు:

సాయంత్రం ప్రధాన మంత్రి విశాఖ చేరుకుంటారు. ఆ తర్వాత రోడ్డు షో నిర్వహిస్తారు.
అనంతరం ఏయూ ఇంజనీరింగ్ కళశాల మైదానం నుంచి వర్చువల్‌గా శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు.ఆ తర్వాత బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం విశాఖ నుంచి భువనేశ్వర్ బయల్దేరుతారు.

### పలు శంఖుస్థాపనలు:

మోదీ వర్చువల్?గా విశాఖ రైల్వే జోన్ ప్రధాన కేంద్రం, పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ హబ్, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కు, కృష్ణపట్నం ఇండస్ట్రియల్ నోడ్, గుంటూరు-బీబీ నగర్, గుత్తి-పెండేకల్లు రైల్వే లైన్ల డబులింగ్ పనులకు శంఖుస్థాపన చేయనున్నారు.అలాగే 16వ జాతీయ రహదారిలో చిలకలూరి పేట 6 లైన్ల బైపాస్?ను జాతికి అంకితం చేయనున్నారు.వివిధ జాతీయ రహదార్లు, రైల్వే లైన్లను కూడా ప్రధాని వర్చువల్?గా ప్రారంభించనన్నారు.ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు: మోదీ పర్యటనకు సంబంధిచిన ఏర్పాట్లను మంత్రులు అచ్చెన్నాయుడు, సత్యకుమార్, ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు పరిశీలించారు. సిరిపురం కూడలి నుంచి ఆంధ్రా యూనివర్సిటీ గేటు వరకు రోడ్ షో స్థలాన్ని పరిశీలించారు. సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమానికి సుమారు 3 లక్షల మంది హాజరవుతారని అంచనాలతో ఏర్పాట్లు చేస్తున్నారు.

---

## కేటీఆర్‌కు మరోసారి ఈడీ నోటీసులు



### విచారణకు రావాలని ఆదేశం

**టి మీడియా, జనవరి 7,హైదరాబాద్ బ్యూరో :**

ఫార్ములా ఈ-రేసు కేసులో హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన నేపథ్యంలో ఈడీ రంగంలోకి దిగింది. ఈ కేసులో మనీ లాండరింగ్ జరిగిందన్న కేసులో విచారణకు రావాలని కేటీఆర్?కు నోటీసులు జారీచేసింది. ఈనెల 16న ఈడీ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొంది.కేటీఆర్?ను జనవరి 07నవిచారణ కోసం రావాలని ఈడీ గతంలోనే కోరింది. అయితే తన క్వాష్ పిటిషన్?పై ఇవాళ తుది తీర్పు వస్తోందని, తనకు ఈరోజు కాకుండా మరింత సమయం కావాలని ఆయన ఈడీ ఈ-మెయిల్ ద్వారా లేఖను పంపారు. దీనికి ఈడీ అధికారులు కూడా సమ్మతించారు. అయితే ఈరోజు హైకోర్టులో కేటీఆర్?కు తీర్పు వ్యతిరేకంగా రావడంతో ఈడీ మరోసారి నోటీసులు జారీచేసింది.9న విచారణకు రావాలన్న ఏసీబీ : అటు ఏసీబీ కూడా ఈనెల 9న విచారణను రావాలని కేటీఆర్?కు నిన్న నోటీసులు జారీచేసింది. మరోవైపు హైకోర్టు తీర్పుపై కేటీఆర్ తన లీగల్ టీమ్‌తో చర్చించారు. ఈ తీర్పుపై ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నట్లు సమాచారం.తాజాగా కేటీఆర్ ట్వీట్ : తాజా పరిణామాలపై 'ఎక్స్'లో కేటీఆర్ స్పందించారు. "నా మాటలు రాసిపెట్టుకోండి. ఈ ఎదురుదెబ్బల నుంచి బలంగా పుంజుకుంటాం. ఈ అబద్ధాలు నన్ను దెబ్బతీయలేవు. ఈ ఆరోపణలు నన్ను తగ్గించలేవు. కుట్రలతో నా నోరు మూయించలేరు. నేటి అడ్డంకులే రేపటి విజయానికి దారి తీస్తాయి. నేను న్యాయవ్యవస్థను గౌరవిస్తాను. న్యాయం గెలుస్తుందనేది నా అచంచల విశ్వాసం. సత్యం కోసం నా పోరాటం కొనసాగుతుంది. నా పోరాటానికి ఈ ప్రపంచమే సాక్షిగా నిలుస్తుంది" అని తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. తదుపరిదారేటు ఫార్ములా ఈ-రేసు కేసు విషయంలో తన క్వాష్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేయడంతో కేటీఆర్?ను ఏసీబీ అరెస్టు చేస్తుందన్న ఊహాగానాలు వస్తున్నాయి. కేటీఆర్ మళ్లీ ముందస్తు బెయిల్ పిటిషన్ వేస్తారా? లేదంటే హైకోర్టును కాదని సుప్రీం కోర్టుకి వెళ్తారా అనే విషయాలు తెలియాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సుప్రీం కోర్టులో కేవీయట్ పిటిషన్ దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ సుప్రీం కోర్టులో పిటిషన్ వేస్తే తమ వాదనలూ వినాలని ప్రభుత్వం ధర్మాసనాన్ని కోరింది.

---

## మహాకుంభమేళాపై విదేశీయులూ అమితాసక్తి

### 183 దేశాల ప్రజలు సమాచారం తెలుసుకున్నారు

**టి మీడియా, జనవరి 7,ప్రయాగ్ రాజ్:**

త్రివేణీ సంగమ క్షేత్రం ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహా కుంభ మేళా కు కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. ప్రస్తుతం అందరి నోటా కుంభమేళాకు సంబంధించిన మాటలే వినిపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 2025 జనవరి 13 న ప్రారంభంకానున్న మహా కుంభ కోసం ఏర్పాట్లు చేస్తోంది. అంతేకాదు ఇక్కడ జరుగుతున్న కుంభ మేళా జాతర విశిష్టత గురించి, ఏర్పాట్లకు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు దేశ విదేశాల్లోని ప్రజలకు తెలిసేలా ఒక వెబ్ సైట్ ని ప్రారంభించింది. అయితే కుంభ మేళాకు సంబంధించిన సమాచారాన్ని వివిధ వెబ్‌సైట్‌లు, పోర్టల్‌ల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు తెలుసుకుంటున్నారని.. ప్రపంచవ్యాప్తంగా 183 దేశాల ప్రజలు సమాచారం తెలుసుకున్నారని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది.విశ్వసనీయ సమాచారం ప్రకారం మహా కుంభకు సంబందించిన సమాచారం తెలుసుకునే అధికారిక వెబ్‌సైట్ ప్రాథమిక వనరుగా ఉద్భవించింది, ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులు ఈ వెబ్ సైట్ ద్వారా ప్రయాగ్ రాజ్ గురించి తెలుసుకుంటున్నారు. దీంతో ఈ సైట్ కు భారీగా ట్రాఫిక్ ఉందని ప్రకటనలో తెలిపింది. వెబ్‌సైట్ డేటా ప్రకారం, జనవరి 4 నాటికి 183 దేశాలకు సంబంధించిన దాదాపు 33 లక్షల మంది సందర్శకులు మహా కుంభకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడానికి పోర్టల్‌ను సందర్శించారు. యూరప్, అమెరికా, ఆఫ్రికా వంటి ఖండాల్లోని వివిధ దేశాలకు సంబంధించిన ప్రజలు ఈవెంట్‌ను చూసేందుకు ఆసక్తిని చూపిస్తున్నారని వెల్లడించింది. జనవరి 4 నాటికి మొత్తం 33,05,667 మంది వినియోగదారులు అధికారిక మహా కుంభ పోర్టల్‌ను సందర్శించారని వెబ్‌సైట్‌ను నిర్వహిస్తున్న సాంకేతిక బృందం ప్రతినిధి ధృవీకరించారు. ఈ వినియోగదారులు 183 దేశాలకు చెందినవారు కాగా ప్రపంచవ్యాప్తంగా 6,206 నగరాలకు సంబంధించిన వారు సందర్శించినట్లు వెల్లడించారు. యునైటెడ్ స్టేట్స్, బ్రిటన్, కెనడా, జర్మనీ నుంచి గణనీయమైన ట్రాఫిక్ నెలకొనగా.. వెబ్‌సైట్

మిగతా 3లో..

---

## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా

- ఫిబ్రవరి 5న ఒకే దశలో ఓటింగ్
- జనవరి 10న నోటిఫికేషన్ విడుదల

మిగతా 3లో..

---

## భారత్‌పోల్ ప్రారంభించిన మంత్రి అమిత్ షా

### విదేశాలకు పరారయ్యే నేరగాళ్లకు ఇక చుక్కలే

### ఇంటర్‌పోల్‌తో దర్యాప్తు సంస్థలు, పోలీసుల సమన్వయం

**టి మీడియా, జనవరి 7,ఢిల్లీ :**

'భారత్ పోల్' పోర్టల్‌ను కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మంగళవారం ప్రారంభించారు. అంతర్జాతీయ స్థాయి కేసుల దర్యాప్తును వేగవంతం చేసే లక్ష్యంతో

మిగతా 3లో..

# కేటీఆర్ పిటిషన్ వేస్తే మా వాదనలూ వినండి



**• సుప్రీంకోర్టులో ప్రభుత్వం కేవియట్**

**టి మీడియా, జనవరి 7,హైదరాబాద్ బ్యూరో :**

ఫార్ములా–ఈ రేసు వ్యవహారం సుప్రీంకోర్టు వద్దకు చేరింది. ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్? వేసిన క్వాష్ పిటిషన్?ను హైకోర్టు ఇవాళ కొట్టివేసిన నేపథ్యంలో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లానున్నారంటూ వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లింది. ఈ కేసులో ముందుగానే కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ ఒకవేళ పిటిషన్ వేస్తే తమ వాదనలూ వినాలని ప్రభుత్వం అందులో కోరింది. ఫార్ములా–ఈ రేసులో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దంటూ జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వుల గడువు కూడా ముగిసింది. హైకోర్టు ఉత్తర్వులు వెలువడిన తరుణంగా ఏసీబీ అధికారులు దూకుడుగా ముందుకు వెళ్తున్నారు .ఇప్పటికే ఏసీబీ అధికారులు పలుచోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు. ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించొచ్చని వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తుగా కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఒకవేళ కేటీఆర్ ముందస్తు బెయిల్ కోసమైనా, లేకపోతే హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు వెళితే, ప్రభుత్వం తరఫున వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు తదుపరి ఉత్తర్వులు జారీ చేయనుంది.

**లీగల్ టీమ్‌తో కేటీఆర్**

హైకోర్టు తన క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన నేపథ్యంలో కేటీఆర్?, గులాబీ నేతలు భవిష్యత్ వ్యూహరచనలో పడ్డారు. లీగల్ టీమ్‌తోనూ కేటీఆర్ సంప్రదింపులు జరిపారు. సుప్రీంకోర్టుకు వెళ్లాలా, వద్దా అనే అంశంపై వారితో చర్చించినట్లు సమాచారం. ఈ కేసులో తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, తప్పు చేసినట్లు నిరూపిస్తే ఆబిడ్స్ చౌరస్తాలో ఉరి వేసుకోవచ్చని కేటీఆర్ వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పు అనంతరం తనను కలిసిన నేతలతో సమావేశమైన ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది.అన్నింటికి సిద్ధంగానే ఉన్నా : ఫార్ములా – ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని అంశాలను తాను పలుమార్లు స్పష్టంగా చెప్పానని తప్పిదాలు ప్రశ్నిస్తున్నందుకే ప్రభుత్వం కక్ష గట్టి అక్రమ కేసు పెట్టిందని నేతలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక దృష్టి మరల్చే ప్రయత్నంలో భాగంగా అక్రమ కేసులు పెడుతోందని, జరగబోయే అన్నింటికీ సిద్ధంగానే ఉన్నానని కేటీఆర్ నేతలతో అన్నట్లు తెలిసింది. ప్రజల పక్షాన పోరాడాలని, కాంగ్రెస్ గ్యారంటీలు, హామీల అమలు పైనే దృష్టి సారించాలని చెప్పారు.

# హిందువుల ఐక్యత కొరకు గిరి ప్రదక్షణ

**టీ మీడియా, డిసెంబర్ 7 ,చిన్నచింతకుంట :**




ఈనెల 11న వైకుంఠ ద్వాదశి పర్వదినాన శ్రీ కురుమూర్తి గుట్టలో వెలసిన వెంకటేశ్వర స్వామి చరిత్రను దేశవ్యాప్తంగా ప్రచారం చేయాల్సిన అవసరం, హిందువులను సంఘటితం చేసేందుకే ఈ గిరి ప్రదక్షణ అని విశ్వహిందూ పరిషత్ జాతీయ అధికార ప్రతినిధి రావినూతల శశిధర్ అన్నారు. చిన్నచింతకుంట మండలం అమ్మపూర్ గ్రామ సమీపాన వెలిసిన కురుమూర్తి స్వామి జాతర మైదానంలో ఉమ్మడి జిల్లా విహెచ్పి కార్యకర్తల విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. పూర్వకాలంలో గిరి ప్రదర్శనలు చాలా జరిగేవని, అప్పుడు హిందువులందరూ ఐక్యంగా ఉండే వారిని హిందువుల ఐక్యత కొరకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామని శశిధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేదల తిరుపతిగా పేరుపొందిన శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి చరిత్ర దేశవ్యాప్తంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ గ్రామాల ఉన్న ఆలయాల అభివృద్ధి బాధ్యత ప్రతి హిందూ పై ఉందని,అన్ని ధార్మిక సంస్థలు కలిసి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి చంద్రయ్య విభాగ సంఘ చాలా జనార్ధన్, పత్రికా ప్రముఖ హనుమంతు, మండల నాయకులు చింతకాయల శివయ్య శంకరయ్య,కురువ రమేష్ సాకలి రమేష్,బుజ్జన్న హరినాథ్ జి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తుడిని అధగమించాలి

**టీ మీడియా,జనవరి 7,గోదావరిఖని :**



పెద్దపల్లి జిల్లా,మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మంథనిలో ఇంటర్మీడియెట్ విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళవారం రోజు 'టెలి మానస్' ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కోట ఉష సూచనల మేరకు విద్యార్థులకు టెలి మానస్ కౌన్సిలర్లు డా.ఓర్సు రాయలింగు,శ్రీమతి ఇనుములపల్లి జ్యోతి విద్యార్తులకు పరీక్షల వల్ల భయం పోగట్టడం,మానసిక ఒత్తిడిని జయించడం ఎలాగో చెప్పడం జరిగింది.విద్యార్థులను ఉద్దేశించి టేలి మానస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ రానున్న పరీక్షలలో భయాన్ని విడిచి ఆత్మస్థైర్యంతో ముందుకు ఎలా వెళ్ళాలి,మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి,పట్టుదలతో చదివితే విద్యార్థులు విజయం సాధిస్తారని,ఖచ్చితమైన ప్రణాళిక వేసుకొని చదివితే తప్పకుండా పరీక్షలలో ఉత్తీర్ణులౌతారని తెలిపారు.విద్యార్థులు ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఉండి అధ్యాపకులు చెప్పిన పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు చదువుతూ,రాస్తూ ఉంటే తప్పకుండా పరీక్షలలో విజయం పొందుతారని కౌన్సిలర్ ఇనుములపల్లి జ్యోతి తెలిపారు.అలాగే కళాశాల ప్రధానాచార్యులు శ్రీమతి కోట ఉష మాట్లాడుతూ... విద్యార్థులు మానసిక దృఢత్వాన్ని కలిగి ఉండి,చదువును శ్రద్ధగా చదివితే తప్పకుండా పాస్ అవుతారని,విద్యార్థులు మనసు పెట్టి పట్టుదలతో కష్టపడి చదివితే ఎటువంటి భయాలు లేకుండా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అధ్యాపకులు,బోధనేతర సిబ్బది పాల్గొన్నారు.

# రైతు సంక్షేమాన్ని చూసి ఓర్వ లేకనే ధర్నాలు

**• ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**టీ మీడియా, జనవరి 7,పెద్దపల్లిబ్యూరో :**

జిల్లా కేంద్రంలో మంగళవారం ఎమ్మెల్యే విజయరమణా రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కూడా లేకుండా పోతుందనే భయంతో బిఆర్ఎస్ లీడర్లు రోడ్లపైకి వచ్చి రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ రైతులకు ఎందుకు రుణమాఫీ చేయలేదని ఆయన ప్రశ్నించారు. కటింగ్ లేకుండా వడ్లు కొనుగోలు ఎందుకు చేయలేదని నిలదీశారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.239 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందని , సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ కొందరికి త్వరలోనే మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. సన్న వడ్లకు రూ.59.20కోట్ల బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేశామని , కొద్ది రోజుల్లోనే రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేలు అందిస్తామని తెలిపారు. రైతులకు ఇలా అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే సంక్షేమ పథకాలు చేపడుతుంటే 10 సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్ రైతులకు ఏం చేసిందని ఆయన నిలదీశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఈ –రేస్ ఫార్ములా కేసులో కేటీఆర్ ప్రజలకు



చెప్పేదొకటి చేతల్లో చేసేది మరొకటి గా ఉందన్నారు. ఒకవైపు విచారణ కు హాజరవుతా అవసరమైతే జైలుకు వెళ్తా అని ప్రగల్బాలు పలికిన కేటీఆర్ తిరిగి అరెస్టు భయంతో హైకోర్టులో క్వాట్ పిటీషన్ వేశారని అన్నారు. హైకోర్టు తాజాగా ఆయన పిటిషన్ కొట్టి వేసిందన్నారు. ఈ కేసులో తన నిజాయితీని నిరూపించుకోవాలంటే ఏసీబీ విచారణకు హాజరు కావాలని విజయరమణ రావు సూచించారు. చట్టం ఎవరికి చుట్టం కాదని, చట్టం తన పని తను చేసుకోపోతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినూపల ప్రకాష్ రావు, పట్టణ కౌన్సిలర్లు నూగిల్ల మల్లయ్య, భుతగడ్డ సంపత్, బండారి రామ్మూర్తి, సందనవేమీ రాజేందర్, తూముల సుభాష్, అశ్రాఫ్, సయ్యధ మస్రథ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కుమార్, గాజుల రాజమల్లు, సామ రాజేశ్వర్ రెడ్డి, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, అల్ల సుమన్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, సర్వర్, మాజీ సర్పంచులు , ఎంపీటీసీలు, మార్కెట్ డైరెక్టర్లు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ

**టీ మీడియా, జనవరి 6, వనపర్తి బ్యూరో :**

రెండు తెలుగు రాష్ట్రాలలో విశిష్టంగా నడుపబడుతున్న టీ మీడియా పత్రిక ప్రతీ సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా 2025 క్యాలెండర్స్ ప్రచురించడంతో వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో మంగళవారం టీ మీడియా వనపర్తి జిల్లా బ్యూరో గంధం రవికుమార్ ఆధ్వర్యంలో వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్ టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరించారు.



# పదో పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**• అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్**

**టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :**

మార్చిలో జరగనున్న పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పదో తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యాశాఖ అధికారులతో అదనకు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పదవ తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలో ప్రభుత్వ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 10 లోపు అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో సిలబస్ పూర్తి చేయాలన్నారు. సంక్రాంతి పండగ అనంతరం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. పాఠశాలల వారీగా విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గుర్తించి ఆయా విషయాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, ఆ ప్రకారం చెప్పారు. ప్రధానోపాధ్యాయులు కూడా నిత్యం పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 7,వనపర్తి బ్యూరో :**



ఎమ్మెల్యే నిధుల ద్వారా వనపర్తి జిల్లా కేంద్రంలోని జమ్ములమ్మ గుడి దారికి తూడి మెగా రెడ్డి ఎమ్మెల్యే భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్టపాకుల మహేష్ మున్సిపల్ చైర్ పర్సన్, పాకనాటి కృష్ణ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, స్థానిక కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, వనపర్తి మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ డిఈ, ఏఈ , కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర చందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మెగా రెడ్డి కి నందిమల్ల భువనేశ్వరి శ్యాం కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# క్రీడలు ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయి

**• సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**

**టీ మీడియా, జనవరి 7, వనపర్తి బ్యూరో :**

కంచె.రవి(కౌన్సిలర్) ఆధ్వర్యములో 6వ వార్డు(మెట్ పల్లి)శివాజీ యూత్ నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను గౌరవ నిరంజన్ రెడ్డి ప్రారంభించారు.సంతబజార్, పాన్ గల్ టీంల మధ్య టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు.కెప్టెన్ ముజీబ్,ఆనంద్ లను అభినందించి గెలుపు ఓటములు స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని అన్నారు.నిరంజన్ రెడ్డినికౌన్సిలర్కంచె. రవిఘనంగా సన్మానించారు. ట్టుయాదవ్, వాకిటిశ్రీధర్, నందిమల్ల. అశోక్, ఉంగ్లం.తిరుమల్, ప్రేమ్నాథ్రెడ్డి, స్టార్.రహీమ్, ఇమ్రాన్,చిట్యాల.రాము, జోహెబ్హుస్సేన్, మహేశ్వర్రెడ్డి, మాధవ్రెడ్డి, ముని, అఖిలేందర్, నందిమల్ల.సుబ్బు, ముద్దుసార్, తోట.శ్రీనుమెట్టుపల్లి నాయకులుగట్టన్న, నరసింహ, చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# లారీ కారు ఢీకొని ఇద్దరి మృతి

**టీ మీడియా, డిసెంబర్ 7, దేవరకద్ర :**



దేవరకద్ర మండలం, పెద్ద గోపులాపూర్ గ్రామ స్టేజి సమీపంలో మహబూబ్నగర్ నుండి మరికల్ వైపు వస్తున్న కారు శక్తి నగర్ నుండి బొగ్గులోడుతో మహబూబ్నగర్ వైపు వెళుతున్న టిప్పర్ ని ఢీకొనడంతో అందులో ఉన్న ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం నిమిత్తం అంబులెన్సులో జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు దేవరకద్ర ఎస్ఐ నాగన్న తెలిపారు. కారులో ఇరుక్కొని నరక యాతన అనుభవిస్తున్న డ్రైవర్ని గోపులాపూర్ గ్రామస్తుల సహకారంతో ఎస్ఐ నాగన్న తన సిబ్బందితో ఇరుక్కుపోయిన డ్రైవర్ని జెసిబి సహాయంతో బయటకు తీసి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి వెళుతుండగా ఇద్దరు మృతి చెందారు మరో ఇద్దరు తీవ్ర గాయాలతో పరిస్థితి విషమంగా ఉందని అంటున్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**టీ మీడియా జనవరి 7,ఎండపల్లి :**

మండలంలోని అంబారిపేట గ్రామపంచాయతీ ఆవరణలో రేకుర్తి కంటి ఆసుపత్రి సిబ్బంది మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 95 మందికి పరీక్షలు నిర్వహించగా,55 మందికి శిబిరంలోనే నిర్ధారణ అయిన రోగులకు తగిన మందులు పంపిణీ చేశారు. 40 మంది ని ఉచిత కంటి శస్త్ర చికిత్స కోసం రేకుర్తి కంటి ఆసుపత్రి బస్సు లో తరలించారు. ఈ కార్యక్రమంలో రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్,స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం లు కే. బుచ్చమ్మ,చంద్రకళ,ఆశా వర్కర్ లు జాడి లక్ష్మి, గుమ్మడి విజయ,మార్కెట్ కమిటి చైర్మెన్ గుండేటి గోపిక,లయన్స్ క్లబ్ ఆఫ్ రాజారాంపల్లి అధ్యక్ష, కార్యదర్శులు దుంపెటి తిరుపతి,తుమ్మల రమణారెడ్డి,జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ సామ ఎల్లారెడ్డి,కుంట మల్లారెడ్డి,గడ్డం నంది రెడ్డి,కే.సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గుండాటి జితేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంటిలో చోరీ

**• నిందితురాలి అరెస్ట్**

**టీ మీడియా, జనవరి 7,వనపర్తి బ్యూరో :**



వనపర్తి లోని లక్ష్మీ నరసింహ కాలనీ యందు ఒక ఇంటిని కొనుగోలు చేసి అందులోనే తన భర్త తో పాటు ఉంటూ శ్రీనివాసపురం లోని అగ్రహారంలో వున్నా ఒక కళ్ళు దుకాణం లో నెల జీతం లాగా పని చేస్తున్నది. తన భర్త నరసింహ గౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుంటాడు. అయితే తన బంగారు ఆభరణాలను బంగారం షాపు వాళ్ళు ఇచ్చిన ఒక నీలం రంగు సంచిలో పెట్టి, అట్టి సంచిని వారి బెడ్ రూమ్ లోని కబోర్డ్ లో దాచి పెట్టి, ఆమె రోజు కళ్ళు దుకాణంలో కళ్ళు అమ్మగా వచ్చిన డబ్బులు కూడా రాత్రికి అదే సంచిలో పెట్టి తిరిగి మరుసటి రోజు ఉదయం కల్లు దుకాణం యజమానికి ఇస్తుండేదని, వారి ఖర్చులకు ఉంచుకునే డబ్బులు కూడా అదే సంచిలో పెట్టే వారు. అయితే ఫిర్యదిరాలు రోజు కల్లు దుకాణం వెళ్ళే ముందు వారి ఇంటికి తాళం వేసి తాళం చెవిని వారి ఇంటి భయట వున్నా చెప్పుల బాక్స్ లో పెట్టి కల్లు దుకాణం కు వెల్లగా, ఆమె భర్త మధ్యాహనం ఇంటికి వచ్చి అన్నం తిని మళ్ళీ ఇంటికి తాళం వేసి తాళం చెవి ఏదావిధిగా చెప్పులు బాక్స్ లో పెట్టి వెళ్ళేనాడు. రోజులాగే సోమవారం ఉదయం 9 గంటలకు ఫిర్యదురాలు కళ్ళు దుకాణంకు వెళ్లి తిరిగి రాత్రి 9 గంటలకు కళ్ళు దుకాణం నుంచి ఇంటికి వచ్చి అట్టి డబ్బులను అదే సంచిలో పెట్టటానికి సంచిని తీసి చూడగా అట్టి సంచిలో ఆమె దాచిన తన బంగారు, వెండి వస్తువులు , నగదు డబ్బులు కనిపించలేదు. వారి ఇంటికి దగ్గరలో ఉన్న నిందితురాలు తరుచూ వారి ఇంటికి వస్తూ పోతుండేది, ఆమెకు ఫిర్యదురాలి ఇంటి తాళం చెవి ఎక్కడ పెట్టేడిది ఆమెకు తెలిసి, సోమవారం మద్యాహ్నం 3.30 గం. లప్పుడు ఫిర్యదురాలి ఇంటిలో ఎవరూ లేనిది చూసి వారి ఇంటికి వెళ్లి చెప్పుల బాక్స్ లో ఉన్న తాళంచెవి తీసుకొని ఇంట్లోకి వెళ్లి ఫిర్యదురాలు దాచి పెట్టిన ఆమె బంగారు, వెండి, నగదు రూపాయలను దొంగలించుకొని వెళ్ళినది. నేరం జరిగిన 24 గం.ల లోపే నిందితురలిని పట్టుకొని రిమాండుకు తరలించటం జరిగిందిది.



# అబ్దుల్ కలాం స్ఫూర్తి యాత్ర

**టీ మీడియా ,డిసెంబర్ 7, ఆత్మకూర్:**

మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం పేరిట సెల్ఫ్ కోర్స్ వందేమాతరం విజన్ కార్యక్రమంలో రూపొందించిన ఫ్యూచరిస్టిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ ప్రత్యేక వాహనం మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల చేరిన సందర్భంగా ఉద్దేశించి ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవి యాదవ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుత భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కల్పించేందుకు వారిలో ఆయా రంగాల్లో ఆధునికతపై రేకెత్తించిందికు ఈ కార్యక్రమం దోహదపడుతుందని, ఈ యాత్రలో దాదాపు పదివేల మంది విద్యార్థులు కలిసే అవకాశం ఉందని, 5000 కిలోమీటర్ల ఈ యాత్ర కొనసాగుతుందని, 33 జిల్లాలలో ఈ యాత్ర ఉంటుందని, ఈ యాత్రలో 10 మంది బృందం ఉంటారని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆధునిక శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, కొండాపురం బాలరాజు, కౌన్సిలర్ తబస్సు బేగం స్కూల్ టీచర్స్ విద్యార్థులు మరియు ఔత్సాహికులు పాల్గొన్నారు.




# టీ మీడియా క్యాలెండర్ని ఆవిష్కరించిన సీఐ

**టీ మీడియా,జనవరి 7, రామగుండం:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం టీ మీడియా నూతన 2025 క్యాలెండర్ని గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగుండం క్రైమ్ రిపోర్టర్ వినయ్, గోదావరిఖని రిపోర్టర్ ముక్కెర శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ స్కూలు అవార్డు ప్రధానం

**టీ మీడియా, జనవరి 7,వనపర్తి బ్యూరో :**




హైదరాబాద్ నోవాటెల్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో హైబీజ్ టీవీ మల్లారెడ్డి విశ్వ విద్యాపీఠ్ వారిచే వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విభాగం లో బెస్ట్ స్కూల్ అవార్డును జడ్పిహెచ్ఎస్ మామిడిమాడ పాఠశాల అందుకున్నది. బుర్రా నర్సయ్య గౌడ్ , రాధారెడ్డి ఏఎస్పిడి ,ప్రీతి రెడ్డి చే జడ్పిహెచ్ఎస్ మామిడిమాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. చెన్నప్ప, ఉపాధ్యాయులు రవి శంకర్ అందుకున్నారు. ఈ సందర్భంగా వారిని జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ,ఏఎంఓ మహానంది , ఎంఇఓ ,గ్రామస్తులు అభినందించారు. మామిడిమాడ పాఠశాలను ముందు ముందు మరింతగా జిల్లాలోనే ఉత్తమ పాఠశాలగా,ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను గ్రామస్తులు అభినందించారు.

# రహదారి భద్రతపై అవగాహన సదస్సు

**టీ మీడియా ,జనవరి 7,ఎండపల్లి:**




తెలంగాణ రాష్ట్ర రహదారి భద్రత మహోత్సవంలో భాగంగా ఎండపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్లటూర్ ఎస్సై ఉమాసాగర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వివేచనతో వాహనాలను వినియోగించాలని జీబ్రా క్రాసింగ్ వద్ద రొడ్డు దాటాలని,బస్సు ఆగినప్పుడే ఎక్కడం,దిగడం చేయాలని విద్యార్థులకు తగు సూచనలు అందించారు.లైసెన్సు లేకుండా వాహనాలు నడపరాదని,సెల్ ఫోన్ లో మాట్లాడుతూ,మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడిపితేప్రమాదాలు సంబవించి ప్రాణాలు కోల్పోతారని మత్తు పదర్థాలకు దూరంగా ఉండాలని తల్లి దండ్రుల ఆశలు నెరవేర్చి, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు,మంచి మాటలు విని మీ బంగారు భవిష్యత్ కు మంచి బాట వేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాస్,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భర్త కళ్ళను దానం

**టీ మీడియా, డిసెంబర్ 7 ఆత్మకూరు :**



వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల గ్రామం నివాసి అయిన గుజ్జుల జయమ్మ తన భర్త గుజ్జుల విజయ్ కుమార్ మహబూబ్నగర్ పిస్తా హోటల్ సమీపంలో బైకు అదుపుతప్పి డివైడర్ కు కొట్టుకొని మరణించడం జరిగింది. ఈ సందర్భంగా తన భర్త చనిపోయాడు అన్న బాధ ఆవేదన దుఃఖము ఒక వైపు ఉన్న నా భర్త కళ్ళ ద్వారా ఇంకొకరు ఈ ప్రపంచాన్ని చూడగలగల ని సహ ఉద్దేశంతో తన భర్త కళ్ళను ఆమె మహబూబ్నగర్ హాస్పటల్ వారి సిబ్బందికి కళ్ళను దానం చేసి సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో , కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

